بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 04.04.2025 (Telugu)**

**ఖైబర్, వాదియుల్ ఖురా యుద్ధాల నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన**

**గౌ॥ మౌలానా ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ సదర్, సదర్ అన్జుమన్ అహ్మదియ్య భారత్ సద్గుణాల ప్రస్తావన**

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 04.04.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ.
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ. الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ. اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ. اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ. صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఘజ్వాలు (యుద్ధాల) ఆధారంగా మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర రమజాన్ కంటే ముందు ప్రస్తావించబడుతుండెను. అదే క్రమంలో ఖైబర్ యుద్ధ సంఘటనల ప్రస్తావన జరుగుతుండెను. నేడు కూడ నేను దీని గురించే కొన్ని విషయాలను ప్రస్తావింతును. ఖైబర్ విజయానందంతో పాటు అదే రోజులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మరో సంతోషకర వార్త అందెను. అందుకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. 'ఖైబర్ విజయం వలన నాకు ఎక్కువ సంతోషం కలిగిందా లేదా ఈ విషయ వలనా' నేను చెప్పలేకపోతున్నాను. ఆ సంతోషం ఏమనగా హజ్రత్ జాఫర్ (రజి) ఎబిసీనియా వలసదారులతో కలిసి తిరిగి రావడం. హుదైబియా శాంతి ఒప్పందం తర్వాత ఇంకా అక్కడ మిగిలి ఉన్న ముస్లింలను నా వద్దకు మదీనా పంపించవలెనని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నజాశీకి ఒక ఉత్తరం పంపిరి. కావున పరదేశంలో 14, 15 సంవత్సరాలు జీవితం గడిపిన తర్వాత వీరు రెండు నావలలో సవారై మదీనాకు చేరుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్‌లో ఉన్నారని వీరికి తెలిసినప్పుడు వారి సల్లల్లాహు అలైహి వసల్లంను త్వరగా కలుసుకోవాలనే కలత వలన ఉత్సాహంతో మదీనాలో ఉండలేక ఖైబర్‌కు బయలు దేరారు. వీరితో పాటు హజ్రత్ అబూమూసా అష్అరీ (రజి) తమ జాతికి చెందిన 50 కంటే అధిక ప్రజలను తీసుకొని మదీనాకు చేరుకొనిరి. వీరితో పాటే దౌస్ తెగకు చెందిన మరి కొందరు వ్యక్తులు కూడ వచ్చి ఉండిరి. వీరిలో అబూ హురైరహ్ (రజి), తుఫైల్ బిన్ అమ్ర్ (రజి) ఇంకా వారి సహచరులు కూడ ఉండిరి. అష్జ తెగస్తులు కూడ కొందరుండిరి. చేరుకున్న వీరందరికి కూడ ఖైబర్ ధన సామాగ్రిలో నుండి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో కొంత ప్రసాదించిరి.

హజ్రత్ జాఫర్ (రజి) మరియు వారి సహచరులు నావలో ప్రయాణించి చేరుకొనిరి. అందుకే వారు అస్హాబుస్సఫీనహ్ (నావికులు) అనబడేవారు. వీరు మదీనా చేరుకున్నప్పుడు 15 సం॥ల కాలం గడిచెను. ఇక్కడి ముహాజిర్ (వలసదారులైన) ముస్లింలు అప్పటికే అనేక యుద్ధాలలో పాల్గొని ఉండిరి. వలసలో కూడ ముందంజలో ఉండిరి. అందుకే మేము వారి కంటే అధిక ప్రాధాన్యత గలవారమని పరస్పరం మాట్లాడుకునేవారని తెలుస్తుంది. ఒకసారి ఉమ్ముల్ మొమినీన్ హజ్రత్ హఫ్స (రజి)తో భేటి అగుటకు హజ్రత్ జాఫర్ (రజి) భార్య హజ్రత్ అస్మా బిన్తె ఉమైస్ (రజి) వచ్చిరి. అక్కడ హజ్రత్ ఉమర్ (జి) కూడ ఉండిరి. ఈ మహిళ ఎవరు? అని వారు (రజి) అడిగిరి. తెలుసుకున్న తర్వాత హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. మదీనాకు వలస వచ్చుటలో మేము మీ కంటే ముందున్నాము. అందుకే మేము దైవ

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మీ కంటే ఎక్కువ సమీపులం. దీనిని విన్న తర్వాత ఆమె ఎంతో దఃఖం, కోపంతో ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణంగా! ఇలా ఎన్నటికి జరగదు. మీరైతే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంటా ఉండేవారు. మీలోని ఆకలితో ఉన్నవారికి వారు భోజనం పెట్టేవారు, మీలోని అల్ప విద్యావంతులకు ఉపదేశమందించేవారు. కాని మేము మా మాతృ దేశం నుండి దూర ప్రాంతమైన శత్రువుని దేశంలో ఉండేవారం, అక్కడ మాకు వివిధ రకాల భయం, ఆందోళనలు ఎదురయ్యేవి. ఈ బాధలన్నిటిని మేము అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు భరించాము. దీని గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో తెలుసుకోనంత వరకు నేను అన్నం మెతుకు ముట్టుకోను. అనంతరం ఆమె దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి హాజరై ఈ సంఘటనను మొత్తం వివరించిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారికి మీ కంటే ఎక్కువ హక్కు లేదు. వారు మరియు వారి సహచరులు ఒక్కసారి ప్రస్థానం చేశారు. కాని మీరు అనగా ఎబిసీనియా వైపు నావ ద్వారా ప్రయాణం చేసినవారు రెండు సార్లు ప్రస్థానం చేశారు.

ఎబిసీనియా బానిస అయిన ఒక ముస్లిం ఇక్కడ అమరుడైన ప్రస్తావన కూడ లభిస్తుంది. కథనంలో ఇట్లు గలదు. ఇతడు ఖైబర్‌లోని ఒక వ్యక్తి మేకల కాపరిగా ఉండెను. ఇతని హృదయంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానం నాటుకుపోయింది. ఇతడు తన మేకలను మేపుటకు బయలు దేరెను. ముస్లింలు అతణ్ణి పట్టుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొని వచ్చిరి. వివరంగా ప్రస్తావించబడిన మరొక కథనం ప్రకారం ఇతడు స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు మేకలను తీసుకొని వచ్చెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇతనితో సంభాషించిరి. ఈ బానిస ఇట్లనెను. నేను అల్లాహ్‌ను విశ్వసించినచో నాకు ఏమి లభించును? నువ్వు అల్లాహ్‌ను విశ్వసించినచో నీకు స్వర్గం లభించును. కావున ఈ బానిస ఇస్లాం స్వీకరించెను. అనంతరం ఇట్లు వేడుకొనెను. ఓ అల్లాహ్ ప్రవక్త! ఒక వేళ నేను వీరితో యుద్ధం చేస్తూ హత్యకు గురైనచో నేను స్వర్గంలో ప్రవేశిస్తానా? వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అవును! నువ్వు స్వర్గంలో ప్రవేశింతువు. అతడిట్లు వేడుకొనెను. ఓ అల్లాహ్ ప్రవక్త! ఈ మేకలు నా వద్ద న్యాసంగా ఉన్నాయి. వీటిని నేను ఏమి చేయను? దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వీటిని సైన్యం నుండి బయటికి తీసుకెళ్లి ఖాళీ మైదానంలో విడిచి పెట్టుము. నిస్సందేహంగా అల్లాహ్ తఆలా నీ న్యాసంను నీ తరపున చెల్లించును అనగా వారి వరకు చేర్చును. అనంతరం ఇలాగే జరిగెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. శత్రువుల ధనం, సామాగ్రిని పొందుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాలు చేశారని విమర్శించేవారు, ప్రత్యేకంగా ఖైబర్ గురించి కూడ యూదుల ధనంను అక్రమంగా వశపరచుకొనుటకు ఈ హింస చేయబడెనని విమర్శ చేయబడుతుంది. ఇది నిజమైనచో యుద్ధం జరుగుతున్న స్థితిలో శత్రువుని మేకల మందను ఖైబర్‌లో ఆకలితో ఉన్న అనుచరులు శత్రువుల ఉచిత ధనంను ఉపయోగించుకునేవారు. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం జరుగుతున్నప్పుడు కూడ న్యాస హక్కును చెల్లిస్తు మేకలను తిరిగి పంపాలని ఆదేశించిరి. అనంతరం అతడు (ఆ బానిస) ముందుకు వెళ్లి యుద్ధంలో పాల్గొనెను. తుదకు అతడు అమరుడయ్యెను. వాస్తవానికి అతడు ఒక్క సజ్దా (సాష్టాంగం) కూడ చేయలేదు.

ఖైబర్ సందర్భంన కొన్ని ధార్మిక సమస్యల ప్రస్తావన కూడ లభిస్తుంది. హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం గాడిద మాంసం, ముత్అ (ఆర్థిక ప్రయోజనం పొందుతు పరిమిత కాలం కొరకు చేసుకునే వివాహం) నిషేధించబడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో అహ్లె ఫిదక్ సంధి కుదుర్చుకున్న ప్రస్తావన కూడ లభిస్తుంది.

ఖైబర్ శత్రువుల ధన సామాగ్రి పంచిపెట్టుట గురించి హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు తెలిపారు. ఖైబర్ ధనంను మొత్తం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 36 భాగాలలో విభజించారు.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం వీటిలోని సగం అనగా 18 భాగాలను ముస్లింల కొరకు కేటాయించారు. వీటిలోని ప్రతి ఒక్కటి వంద భాగాలు కలిగి ఉండెను. అనగా మొత్తం 1800 భాగాలు ఉండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్క భాగం వీటిలోని ఒక్క భాగం వలె ఉండెను. మిగతా సగం భాగాలను వారు సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలకు భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులు, సంఘటనలు, ప్రమాదాల అంశాలకు కేటాయించిరి. ఖైబర్ కోటల నుండి శత్రువుల ధనం జమ చేయబడినప్పుడు అందులో తౌరాత్ (పాత నిబంధన) కొన్ని ప్రతులు కూడ లభించెను. యూదులు అడిగినందున వారు సల్లల్లాహు అలైహి వసల్లం సురక్షితంగా ఆయా ప్రతులను వారికి తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించారు. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మత సామరస్యం, ధార్మిక మనోభావాలు, విశ్వాసాల గౌరవం ఎంతో గొప్పగా ఉండెను. అందుకే సురక్షితంగా వారి తౌరాత్‌ను తిరిగి ఇచ్చి వేయాలని ఆదేశించారు. ప్రస్తుతం కాలంలో ముస్లింల శత్రుత్వంలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను దహనం చేస్తున్న ప్రకారం చేయలేదు.

ఖైబర్ నుండి తిరిగి వస్తున్నప్పుడు వాదియుల్ ఖురా యుద్ధ ప్రస్తావన కూడ లభిస్తుంది. ఖైబర్ విజయం తర్వాత కొన్ని రోజులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ విడిది చేశారు. అనంతరం ఇస్లామీ సైన్యం తిరుగు ప్రయాణమయ్యెను. అప్పుడు వాదియుల్ ఖురాలో యూదులతో యుద్ధం సంభవించెను. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వాదియుల్ ఖురాలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఒక బానిస మిద్‌అమ్ కూడ ఉండెను. అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సవారీ పల్లకి దించుతుండెను. ఇంతలోనే ఒక బాణం వచ్చి అతనికి తగలగా అతడు మరణించెను. ప్రజలు ఇట్లనసాగిరి. ఇతనికి అమరత్వ శుభాకాంక్షలు! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. లేదు! నా ప్రాణం ఎవరి చేతిలో ఉన్నదో ఆ ఉనికి సాక్ష్యంగా ఖైబర్ శత్రువుల సామాగ్రి నుండి దొంగిలించిన చద్దరు అగ్ని రూపంలో మారి మండుతుంది. ఎందుకనగా అప్పటికి శత్రువుల సామాగ్రి పెంచి పెట్టబడలేదు. మరొక వ్యక్తి ఈ విషయం విని అనగా ఇంత పెద్ద ప్రమాదకర విషయమని తెలుసుకొని అనగా చద్దరు దొంగిలించినందున అతడు నరకంలోకి ప్రవేశిస్తున్నాడని ఒకటి లేదా రెండు బూట్ల దారాలను తీసుకొని వచ్చి ఇట్లు వేడుకొనెను. వీటిని నేను తీసుకొన్నాను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఒకటి లేదా రెండు దారాలు కూడ నరకంనకు పంపుటకు కారణమైతాయి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు రోజులు వాదియుల్ ఖురాలో విడిది చేశారు. అనంతరం మదీనాకు తిరిగి వచ్చారు. దీని మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావించబడును. ఇన్ షా అల్లాహ్.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. అనంతరం వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు నమాజ్ తర్వాత చదివించబడును. ఇన్‌షా అల్లాహ్. మొదటి ప్రస్తావన గౌ॥ మౌలానా ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ గారిది. వీరు సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్‌గా ఉండిరి. కొద్ది రోజుల క్రితం రమజాన్ నెలలో 87 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతులు వసియ్యత్ చేసి ఉండిరి. వీరి తండ్రి బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించిరి. చింతకుంటలోని గౌ॥ సేఠ్ ముహమ్మద్ ముయీనుద్దీన్ గారు వీరిని విద్యాభ్యాసం కొరకు ఖాదియాన్ పంపిరి. మదర్స అహ్మదియ్య నుండి క్రీ॥శ॥ 1957 సం॥లో విద్యను పూర్తి చేసుకొన్న తర్వాత క్రీ॥శ॥ 1960 సం॥లో పంజాబ్ యూనివర్సిటి చండీఘఢ్ నుండి మౌల్వీ ఫాజిల్ పరీక్షలో కూడ ఉత్తీర్ణులైరి. తర్వాత జామిఅ అహ్మదియ్య రబ్వా నుండి షాహిద్ డిగ్రి పొందారు. ఈ విధంగా భారత్ నుండి షాహిద్ పట్టా పొందే ప్రథమ మురబ్బిగా వీరే నిలిచారు. ఖాదియాన్‌లో వివిధ సేవలందించు

అనుగ్రహం పొందారు. ఇదే క్రమంలో వీరు ఆలిమ్ (విద్యావంతుని)గా సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్ సభ్యునిగా నియమితులైనారు. అడీష్నల్ నాజిమ్ వఖ్ఫె జదీద్ బేరూన్, సదర్ ఉమూమి, సదర్ మజ్లిస్ వఖ్ఫె జదీద్, రెండు సార్లు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య, సదర్ ఖజా బోర్డ్, సదర్ మజ్లిస్ కార్పర్దాజ్‌గా వీరు సేవలందించు అనుగ్రహం పొందారు. అనంతరం 2021వ సం॥లో నేను వీరిని సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్‌గా నిమించాను. మృతి చెందే వరకు వీరు ఇదే పదవిలో కొనసాగారు.

నాజిర్ ఆలా ఖాదియాన్ గారిట్లు తెలిపారు. మృతులు ఎంతో సాదా మనస్కులు, ఉన్నంతలోనే జీవితంను గడిపే వ్యక్తిగా ఉండిరి. (హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇది వాస్తవం. నేను కూడ చూశాను.) మృతునికి సంస్థ ద్వారా లభించే వేతనం లేదా ఆదాయంతోనే గౌరవంగా జీవించేవారు. అప్పులు చేసి ఖర్చులు చేయుటను తీవ్రంగా ద్వేషించేవారు. చాలా మంచిగా ఉత్తమ స్థాయి లేఖరిగా ఉండిరి. కంప్యూటర్ ద్వారా కంపోజింగ్ పరంపర మొదలు కానంత వరకు బదర్ వారపత్రిక, సంస్థ పుస్తకాలు, పత్రికలను వ్రాసే అనుగ్రహం వీరికి లభిస్తుండెను. మంచి ఉపన్యాసకులు, వ్యాసకర్తగా ఉండిరి. జల్సా సాలానా ఖాదియాన్, జమాఅత్ ఇతర వేడుకలు, శిక్షణ సమావేశాలలో ప్రసంగించే అవకాశం వీరికి లభిస్తుండెను. ఖాదియాన్ నుండి ఎమ్.టి.ఏ.లో ప్రత్యక్ష ప్రసారమయ్యే 'రాహె హుదా' కార్యక్రమంలో చాలా కాలం వరకు సమాధానాలు ఇచ్చే అవకాశం వీరికి లభించెను. మూత్రపిండాల వ్యాధికి గురై బలహీన పడిరి. అయినను ఎంతో ధైర్యంతో తమ విధులను నిర్వహించేవారు. నిజంగానే వీరి జీవితం అనుసరనీయంగా ఉండెను. అనారోగ్యం, బలహీనతను లెక్క చేయకుండా ఎంతో మనోబలంతో వీరు జల్సా సాలానా ఖాదియాన్ 2024లో ప్రరంభోత్సవ సభకు అధ్యక్షత వహించిరి. ఇలాగే గత శూరాలో కూడ అధ్యక్షత వహించిరి. 62 సం॥ల సుదీర్ఘ కాలం వరకు సంస్థ సేవ చేయు అనుగ్రహం అల్లాహ్ తఆలా వీరికి అందించెను. జీవిత చివరి రోజులలో కటుంబ సభ్యులతో ఇట్లనేవారు. నేను రమజాన్ నెలలో జన్మించాను. రమజాన్‌లోనే నేను మరణిస్తానా చూడండి. వాస్తవంగానే రమజాన్ 27వ తేదీన వీరు మృతి చెందారు. వీరు చాలా శ్రమ జీవి, నిరాడంబరులైన వ్యక్తిగా ఉండిరి. మరొకరిపై భారం కాకూడదని, తమ పనులు తామే చేసుకోవడానికి ఎల్లప్పుడు ప్రయత్నించేవారు. తమ స్వంత పనులు కూడ స్వయంగా చేసుకునేవారు. ఆచరించే విద్యావంతునిగా ఉండిరి. జీవితాన్ని అంకితం చేసిన ప్రతిజ్ఞ హక్కును చెల్లించారు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి మొదటి వివాహం అఖ్బాల్ బేగం గారితో జరిగెను. ఆమెతో ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆమె మృతి చెందిన తర్వాత వీరు రెండవ వివాహం చేసుకున్నారు. వీరి కుమారులు, కూతుర్లు, అల్లుండ్లకు అందరికి ధార్మిక సేవ చేయు అనుగ్రహం లభిస్తుంది. వీరి భావి తరాలలో కూడ ధార్మిక సేవ చేయు భావాన్ని అల్లాహ్ తఆలా కొనసాగించుగాక!

అనంతరం హుజూరె అన్వర్ గౌ॥ అబ్దుర్రషీద్ యహ్యా గారు కెనడా, మిర్జా ఇమ్తియాజ్ అహ్మద్ గారు అమీర్ జిల్లా హైద్రాబాద్ సింధ్, గౌ॥ అల్‌హాజ్ ముహమ్మద్ బిల్‌అరబీ గారు ఆఫ్ అల్‌జజాయిర్ మరియు గౌ॥ ముహమ్మద్ అష్రఫ్ గారు కోటరీ జిల్లా హైద్రాబాద్ గారి సద్గుణాలను ప్రస్తావించి మృతుల స్థాయి అంతస్తుల పెరుగుదలకు, క్షమాపణ కొరకు దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -